TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9440555990

సంపుటి : 01 సంచిక : 274 | ఆదివారం జూన్ 8 2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5

# కేబినేట్ విస్తరణకు కాంగ్రెస్ గ్రీన్ సిగ్నల్

- నేడు మంత్రివర్గ ప్రమాణస్వీకారం
- రాజ్‌భవన్‌లో ఏర్పాట్లకు ఆదేశాలు
- ముగ్గురు లేదా నలుగురు ప్రమాణం
- ఏయే వర్గాలకు ఛాన్స్ దక్కేది సస్పెన్స్



హైదరాబాద్,జూన్ 7:
తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై కొనసాగుతున్న ఊహాగానాలకు తెరపడింది. ఎట్టకేలకు మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆదివారం తెలంగాణ కేబినెట్ విస్తరణ జరుగనుందని సమాచారం. మంత్రివర్గంలో కొత్తగా ముగ్గరికి చోటు- దక్కనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇప్పటి వరకు 12 మంది కేబినెట్‌లో మంత్రులుగా ఉన్నారు. మరో ఆరు స్థానాలను భర్తీ చేయాల్సి ఉంది. అయితే ఏడాదిన్నరకు పైగా కేబినెట్ విస్తరణ జరగలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల సంఖ్య పెరిగింది. తమకు అవకాశం ఇవ్వాలంటూ అధిష్టానం చుట్టూ నేతలు తిరుగుతున్న పరిస్థితి. ఇటీవల మీనాక్షీ నటరాజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన తర్వాత ఆశావాహులంతా కూడా ఆమె కలిసి మంత్రి పదవి కోసం వినతులు చేశారు. కొత్తగా ఎన్నికైన నేతలు, సీనియర్ నేతలు తమకు అవకాశం కల్పించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు-, ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలుస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి వర్గ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ సంకేతాలు ఇచ్చింది. ఈ క్రమంలో నేడు మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనిపై రాజ్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. మంత్రివర్గ విస్తరణకు సంబంధించి ఏర్పాట్లు- చేయాల్సిందిగా రాజ్‌భవన్ వర్గాలను సీఎం కోరినట్లు తెలుస్తోంది. కేబినెట్ విస్తరణలో ముగ్గరికి చోటు- దక్కే అవకాశం ఉందని,అయితే ఈ ముగ్గురు ఎవరనే దానిపై ఉత్కంఠ నెలకొంది. మంత్రి వర్గంలో చోటు దక్కించుకునేందుకు అనేక మంది పోటీపడుతున్నారు. ఎస్సీ సామాజిక వర్గం నేతలు, రెడ్డి సామాజిక వర్గం నేతలు మంత్రి వర్గంలో స్థానం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు- తెలుస్తోంది. ఇప్పటి వరకు ఎస్సీ సామాజికవర్గానికి కేబినెట్‌లో ప్రాధాన్యత లేదు. ముదిరాజ్‌లకు కచ్చితంగా అవకాశం ఇస్తానని గత ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అంతేకాకుండా మైనార్టీలకు కూడా కేబినెట్‌లో చోటు లభించలేదు. ఈ క్రమంలో రేపటి కేబినెట్ విస్తరణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలకు చోటు లభించే ఛాన్స్ ఉన్నట్లు- తెలుస్తోంది. ఓసీ సామాజిక వర్గానికి లేకుండా బీసీ, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వారికి మాత్రమే ఇచ్చే అవకాశం ఉందని కూడా ప్రచారం జరుగుతోంది. మాజీమంత్రి సుదర్శన్‌రెడ్డికి మంత్రివర్గంలో కచ్చితంగా చోటు ఇవ్వాల్సిందేనని కొందరు నేతలు పట్టుబడుతున్నట్టు సమాచారం. ఇప్పటికే కసరత్తు చేసిన పేర్లను పార్టీ అధిష్టానానికి నివేదించినట్టు- తెలుస్తోంది. ఈరోజు రాత్రికి లేదా రేపు ఉదయానికి మంత్రివర్గంలోకి తీసుకునేవారి పేర్లపై స్పష్టత వచ్చే అవకాశముంది. ఆదివారం ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహణకు గవర్నర్ జిష్ణుదేవ్‌శర్మకు సమాచారం ఇచ్చినట్లు- తెలుస్తోంది. రేపు నాలుగైదు ముహూర్తాలు ఖరారు చేసినట్లు- సమాచారం. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి పేర్లు నిర్ధరణ అయ్యాక.. ఏ ముహూర్తంలో ప్రమాణస్వీకారం ఉంటుందో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. పార్టీ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే పలు దఫాలుగా చర్చించారు.



## యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోంది: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్:
దేశంలో గత 11 ఏళ్లుగా సుపరిపాలన సాగుతోందని, అందుకే యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోదీ చేపట్టిన కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా వివరించాలని, వ్యతిరేక ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని భాజపా శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణకు కేంద్రం అన్ని రంగాల్లో నిధులిచ్చిందని తెలిపారు.“ఉగ్రవాదుల చేతుల్లో వందలమంది చనిపోతే గతంలో కాంగ్రెస్ స్పందించలేదు. ఉగ్రవాదులు పర్యాటకులను చంపితే ‘ఆపరేషన్ సిందూర్’ పేరుతో దాడులు చేశాం. తెలంగాణ రాష్ట్రాన్ని రక్షించే పార్టీ భాజపా. కాంగ్రెస్, భారాసలు ప్రజలకిచ్చిన హామీలను మరిచిపోయాయి” అని కిషన్ రెడ్డి విమర్శించారు.



## తెలంగాణ ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ ఫలితాలు విడుదల

తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో ఓపెన్ స్కూల్ సొసైటీ నిర్వహించిన పది, ఇంటర్ ఫలితాలు విడుదలయ్యాయి. ఏప్రిల్‌లో నిర్వహించిన ఈ పరీక్షల ఫలితాలను అధికారులు శనివారం విడుదల చేశారు. ఏప్రిల్ 20 నుంచి 26వరకు ఈ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. విద్యార్థులు తమ అడ్మిషన్ నంబర్/రోల్ నంబర్ ఎంటర్ చేసి ఫలితాలు పొందొచ్చు

## బనకచర్లపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు

» ఎపి ప్రభుత్వం కేంద్రానికి డిపిఆర్ ఇచ్చింది
» సిఎం రేవంత్ కూడా జలవనరుల శాఖను కలవాలి
» కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్,జూన్7:
బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బనకచర్ల మీద కేంద్రం నిర్ణయం తీసుకోలేదని తేల్చి చెప్పారు. గోదావరి జలాల పంపిణీ మేరకు తెలంగాణకు అన్యాయం జరగవద్దని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని కోరుతున్నాను.. ఎందుకు బనకచర్ల ప్రాజెక్టును నిలిపి వేయాలనే దానిపై పూర్తి వివరాలతో జల వనరుల శాఖను కలవాలని కోరారు. బనకచర్ల ప్రాజెక్టు వలన తెలంగాణకి ఏ విధంగా నష్టం జరుగుతోందో డీటెయిల్డ్ గా లేఖ రాయాలని తెలంగాణ ప్రభుత్వానికి సూచనలు చేశారు. అయితే, గత వారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి డీపీఆర్ ఇచ్చిందని అన్నారు. కేంద్రం ఇంకా ఆ రిపోర్ట్ పరిశీలించలేదు.. బనకచర్ల ప్రాజెక్ట్ రిపోర్ట్ చదవలేదు.. అధ్యయనం చేసిన తరువాత నిర్ణయం తీసుకుంటుంది..

మిగతాది 2లో

## కాళేశ్వరం వివాదంలోకి నన్ను లాగుతున్నారు: మంత్రి తుమ్మల



హైదరాబాద్:
కాళేశ్వరం వివాదంలోకి తనను కావాలని లాగుతున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ మంత్రి ఈటల అబద్ధాలు చెప్పారన్నారు. సబ్ కమిటీకి, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధం లేదని.. మేడిగడ్డ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చిన తర్వాత కమిషన్ వేశారని చెప్పారు. కాళేశ్వరం విషయంలో మాజీ మంత్రి ఈటల చేసిన ప్రకటన పూర్తిగా అవాస్తవమని చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. “ కమిషన్ ముందు ఈటల అబద్ధాలు చెప్పాల్సిన అవసరమేంటి? ఈటల ఆనాలోచితంగా వాంగ్మూలం ఇచ్చారా? అలాంటి పరిస్థితులు వచ్చాయా? తప్పుడు ప్రకటనలతో ఎక్కువ రోజులు మభ్యపెట్టలేరు. కాళేశ్వరంపై సబ్ కమిటీ ఎప్పుడూ నివేదిక ఇవ్వలేదు. వివరాలన్నీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లాను. నేను సుమోటోగా కమిషన్ ముందుకు వెళ్లాను. ప్రాణహితపై మాత్రమే స్టేటస్ రిపోర్టు ఇచ్చాం. పెండింగ్ ప్రాజెక్టులపై మాత్రమే తెలంగాణ ప్రభుత్వం కమిషన్ వేసింది.”అని తుమ్మల స్పష్టం చేశారు.



## బెజవాడ పోయి బజ్జీలు తినొచ్చి.. ‘చంద్రబాబుతో రేవంత్ కుమ్మక్కు’

హైదరాబాద్:
సీఎం రేవంత్ బెజవాడ పోయి బజ్జీలు తినొచ్చి.. బనకచర్ల ప్రాజెక్ట్‌పై ఏపీతో కుమక్కు అయ్యారని మాజీ మంత్రి హరీష్ మండిపడ్డారు. కాళ్లేశ్వరం కమిషన్ విచారణపై శనివారం హరీష్ రావు చిట్ చాట్ నిర్వహించారు.ఈ సందర్భంగా కాళేశ్వరం కమిషన్ ముందు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ చెప్పిన విషయాలను ప్రసావించారు.

2లో..

## గోవాలో తెలంగాణ నార్కోటిక్ బ్యూరో కోవర్ట్ ఆపరేషన్.. డ్రగ్స్ ముఠా అరెస్టు

హైదరాబాద్:
గోవాలో తెలంగాణ నార్కోటిక్ బ్యూరో కోవర్ట్ ఆపరేషన్ నిర్వహించింది. ఈ ఆపరేషన్‌లో నాలుగు డ్రగ్ ముఠాలను తెలంగాణ నార్కోటిక్ బ్యూరో అదుపులోకి తీసుకుంది. గోవాలో డ్రగ్స్ తయారీ, హైదరాబాద్ పబ్‌లలో విక్రయిస్తున్న డీజేలు వనిష్ టక్కర్, స్వదీప్ అరెస్ట్ చేసింది.ఈ సందర్భంగా తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య మాట్లాడుతూ.. జగోవాలో సూర్యప్రభ ఫార్మా కంపెనీలో ఆల్ఫాజోలం తయారు చేసి తెలంగాణకు సప్లై చేస్తున్న మరో ముఠా గుట్టురట్టు చేశాం. ఇటీవల కాలంలో కల్తీ కళ్ళు తాగి 70 మంది తీవ్ర అస్వస్థతకు గురికావడంతో గోవా ఆపరేషన్ చేపట్టాం.ఈ ఆపరేషన్‌లో నగరానికి డ్రగ్స్ సప్లై చేస్తున్న ఇద్దరు నైజీరియన్ల అరెస్ట్ చేశాం. వారి వద్ద నుంచి 50 లక్షల రూపాయల విలువచేసే డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నాం. హైదరాబాద్‌కు డ్రగ్స్ సరఫరా చేస్తున్న ముఠాలపై నిగా పెట్టాం. దేశంలో ఎక్కడున్నా సరే డ్రగ్ పెడ్లర్స్‌ను వెతికి వెంటాడి పట్టుకుంటాం. హైదరాబాద్‌కు డ్రగ్స్ ఎవరెవరు సప్లై చేస్తున్నారో సమాచారం ఉంది. కొన్ని పబ్బులలో పనిచేస్తున్న డీజే లే కీలక సూత్రధారులుగా ఉన్నారని తెలిపారు.

## ఆటో డ్రైవర్లకు గుడ్ న్యూస్.. హైదరాబాద్ లో కొత్త ఆటో రిక్షాలకు అనుమతి.. వీటికి మాత్రమే ఎంట్రీ



2 లో

హైదరాబాద్:

హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న జనాభా కారణంగా వాహనాల సంఖ్య కూడా రోజురోజుకు పెరుగుతూ వస్తోంది. దీంతో వాయు కాలుష్యం నుంచి నగరాన్ని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా పెట్రోల్, డీజిల్ లేని 65 వేల కొత్త త్రీ వీలర్ ఆటో రిక్షాలకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.నగరంలో కొంతకాలంగా కొత్త ఆటో రిక్షాలకు పరిమితి ఉంది. అయితే కొత్త ఆటో రిక్షాలకు పరిమిట్లు ఇవ్వడానికి లేదు. దీంతో ఆ పరిమితిని సడలిస్తూ జీహెచ్ఎంసీ, ఓఆర్ఆర్ లోపల పరిమిత సంఖ్యలో ఎలక్ట్రిక్, సీఎన్‌జీ, ఎల్పీజీ ఆటో రిక్షాలకు అనుమతి ఇస్తూ జీవో నెంబర్ 263 విడుదల చేసింది.హైదరాబాద్ నగరంలో రోజు రోజుకు పెరుగుతున్న జనాభా, ఓఆర్ఆర్ లోపల ఏర్పడిన కొత్త లే అవుట్లు, అపార్ట్‌మెంట్ల ఫలితంగా పట్టణీకరణపై వివిధ సవాళ్లు తలెత్తాయి. ముఖ్యంగా నగరంలో జనాభా అపారమైన పెరుగుదల కారణంగా ఆటో రిక్షా పర్మిట్లకు డిమాండ్ పెరిగింది.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY
ఆదివారం జూన్ 8 2025

# సంపాదకీయం

## ఎట్టకేలకు జనగణన



దేశంలో జనగణన నిర్వహించబోతున్నట్టు ఆరేళ్ల సుదీర్ఘ జాప్యం అనంతరం బుధవారం అధికారిక ప్రకటన వెలువడింది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ ఈనెల 16న విడుదల చేస్తామని, 2027 మార్చి 1తో ఈ మొత్తం ప్రక్రియ పూర్తవుతుందని అందులో తెలియజేశారు. అంటే ఆ ఏడాది ఫిబ్రవరి 28తో జనగణనను ముగిస్తారన్నమాట. మంచు కురిసే లద్దాఖ్, జమ్మూ కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో వచ్చే ఏడాది అక్టోబర్ 1కల్లా జనగణన ప్రక్రియ ముగుస్తుంది. అంటే సెప్టెంబర్ నెలాఖరుకు జనగణన పూర్తవుతుంది. ఈ నెల 16న నోటిఫికేషన్ విడుదల కాబోతోంది. ఆ తర్వాతగానీ మెథడాలజీ తదితర వివరాలపై స్పష్టత రాదు. ప్రక్రియ ముగించదల్చుకున్న తేదీని గమనిస్తే వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి తుది గణాంకాలు వెల్లడికావొచ్చని తెలుస్తోంది. కనుక ప్రస్తుత లోక్‌సభ గడువు ముగిసేలోగా నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ఉండకపోవచ్చు. స్వతంత్ర భారత చరిత్రలో తొలిసారి జనగణనతోపాటు కులగణన కూడా వుండబోతోంది. రాజకీ యంగా, సామాజికంగా సంచలనం కలిగించగల కులగణన స్వరూప స్వభావాలేమిటో తెలియా లన్నా నోటిఫికేషన్ వచ్చేవరకూ ఆగాల్సిందే. జనగణన రెండు దశల్లో వుంటుంది. మంచుకురిసే ప్రాంతాలు మినహా దేశంలో మిగిలినచోట్ల వచ్చే ఏడాది మార్చి%-%ఏప్రిల్ నెలల్లో తొలి దశఉంటుంది. అందులో నివాస గృహాలు, వాటి యాజమాన్య వివరాలు, నివాసం వుండేవారి సంఖ్య, వారికి ఎలాంటి సౌకర్యాలున్నాయో, ఏయే వాహనాలున్నాయో లెక్కేస్తారు. రెండో దశలో ఇంటి యజమాని పేరు, ఆయన భార్యాపిల్లలు, విద్యార్హతలు, ఉద్యోగ వ్యాపార వివరాలు, ఆదాయ వనరులు, కులమతాలు వగైరాలు తెలుసుకుంటారు. ప్రభుత్వాలకు డేటా ప్రాణప్రదమైనది. ఏ విధానం రూపొందించాలన్నా, ఏ పథకం ప్రవేశ పెట్టాలన్నా, ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలన్నా వాటి లబ్ధిదారులెందరు, ప్రభుత్వ నిర్ణయాల ప్రభావం ఎందరిపై పడుతుంది వగైరా అంశాలన్నీ అవసరమవుతాయి. దేశంలో పట్టణీకరణ విస్తృతి, స్త్రీ పురుష నిష్పత్తి, కుటుంబాల ఆర్థిక స్థితిగతులు, వలసలు, నివాసగృహాల తీరుతెన్నులు వగైరాలన్నీ జనగణనలోనే వెల్లడవుతాయి. మహిళలకు అవసరమైన పథకాలకూ, దారిద్ర్య నిర్మూలన పథకాల రూపకల్పనకూ, గృహనిర్మాణం, ఉపాధి హామీ పథకం వంటివి ఎక్కడెక్కడ అవసరమో తేల్చడానికి జనగణనే ఆధారం. ఒక్కమాటలో చెప్పాలంటే దేశ సంపూర్ణ ముఖచిత్రం ఈ జనగణన ద్వారా ఆవిష్కృతమవుతుంది. ఆఖరుగా 2011లో జనగణన జరిగింది గనుక 2021లో వాస్తవంగా తదుపరి జనగణన వుండాలి. అది మొదలుకాబోతోందని 2019 డిసెంబర్‌లో కేంద్రం ప్రకటించింది కూడా. ఆ ప్రక్రియ తొలి దశ 2020లో మొదలయ్యేలోగానే కరోనా మహ మ్మారి విరుచుకుపడటంతో జనగణన కాస్తా మూలనబడింది. ఆ తర్వాతైనా దాన్ని ప్రారంభించా లన్న ఆసక్తి కేంద్రంలో ఎందుకనో కనబడలేదు. కారణాలేమిటో కూడా చెప్పలేదు. కరోనా ప్రభావం తగ్గాక ప్రపంచంలో అమెరికా, చైనా, జపాన్, జర్మనీ, పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి 143 దేశాలు యుద్ధప్రాతిపదికన జనగణన పూర్తిచేశాయి. మనతోసహా 44 దేశాలు మాత్రమే దానికి దూరంగా వున్నాయి. కేంద్ర హోంశాఖ ప్రతినిధి చెప్పినట్టు అప్పుడు జనగణన పూర్తయిన దేశాల్లో లభ్యమైన డేటా నాణ్యమైనది, సమగ్రమైనదీ కాదని తేలివుండొచ్చు. కానీ విధాన నిర్ణయాల రూప కల్పనలో అక్కడి ప్రభుత్వాలకు ఎంతో కొంత పనికొచ్చింది. అసలు లేనిదానికన్నా ఇది మేలే. మన వరకూ చూస్తే జనగణన ఆలస్యం వల్ల విద్య, ఆరోగ్యం, ఆర్థిక స్థితిగతులు వంటి 15 అతి కీలకమైన సర్వేలు నిలిచిపోయాయి. ఫలితంగా పథకాల అమలు చీకట్లో తడుములాటగా మిగిలింది. దేశంలో చాలామంది, ముఖ్యంగా రాజకీయంగా చురుగ్గా ఉండదల్చుకున్నవారు ఎదురు చూసేది నియోజకవర్గాల పునర్విభజన గురించే. 1971 జనాభా లెక్కల ఆధారంగా 1973లో లోక్ సభ స్థానాల సంఖ్యను 543గా నిర్ధారించారు. ఆ తర్వాత పునర్విభజన జోలికెళ్తే సమస్య లెదురవు తాయన్న భయంతో రెండు రాజ్యాంగ సవరణల ద్వారా దాన్నే కొనసాగిస్తున్నారు. ఈశాన్య రాష్ట్రా ల్లోనూ, తూర్పునున్న హిందీయేతర రాష్ట్రాల్లోనూ, దక్షిణాది రాష్ట్రాల్లోనూ కేంద్ర ప్రభుత్వ కుటుంబ నియంత్రణ సమర్థంగా అమలుకావటంతో జనాభా రేటు నియంత్రణలో వుంది. కానీ హిందీ రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఆ విషయంలో చొరవచూపలేదు. దాంతో అక్కడ జనాభా పెరిగింది. జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన ప్రక్రియవుంటుంది కనుక తమ ప్రాంతాల్లో లోక్‌సభ స్థానాలు గణనీయంగా తగ్గుతాయని హిందీయేతర రాష్ట్రాలు వాదిస్తున్నాయి. 2011నాటి జనగణన తుది ఫలితాలు 2013లో వెల్లడయ్యాయి. ఇప్పుడు కూడా అదే సమయంపడితే 2029లోగానీ పూర్తి ఫలితాలు రావు. ఆ తర్వాతే పునర్విభజన ప్రక్రియ ఉంటుందని భావించాలి. జాప్యం మాటెలావున్నా జనగణన ప్రారంభం కాబోతోందన్న ప్రకటన హర్షించదగ్గది. సాధా రణ ప్రజానీకానికి జనగణనపై పెద్దగా ఆసక్తివుండదు. కానీ విధాన నిర్ణేతలూ, విశ్లేషకులూ దీన్ని ప్రాణప్రదంగా భావిస్తారు. ఎందుకంటే అన్ని రకాల సర్వేలకూ ఇదే ప్రాతిపదిక. నేతలూ, పార్టీలూ సరేసరి. ఎవరినుద్దేశించి ఎలాంటి పథకాలు రూపొందించాలో, ఏ సమస్యల్ని ప్రధానంగా ప్రస్తావించాలో నిర్ణయించుకోవటానికి జనగణన తోడ్పడుతుంది. ఈ ప్రక్రియకు అధునాతన సాంకేతికతను సద్వినియోగం చేసుకోవటం, పారదర్శకతకు చోటీయటం అవసరం. ఇక 1931 తర్వాత తొలిసారి కులగణన జరుగుతున్నందువల్ల వివాదాలు తలెత్తకుండా జాగరూకతతో వ్యవహరించాలి.

## సోనియాకు అస్వస్థత
## సిమ్లా ఆస్పత్రిలో చేరిక

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను సిమ్లాలోని ఇందిరాగాంధీ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో శనివారం నాడు చేర్చారు. ప్రస్తుతం ఆమెకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆసుపత్రిలో సోనియాగాంధీ చేరిన విషయాన్ని హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు ప్రిన్సిపల్ అడ్వైజర్ (మీడియా) నరేష్ చౌహాన్ ధ్రువీకరించారు. స్వల్ప ఆరోగ్య సమస్యలతో రొటీన్ హెల్త్ చెకప్ కోసం ఆమె ఆసుపత్రిలో చేరినట్టు- చెప్పారు. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. సోనియాగాంధీకి ఎంఆర్ఐ పరీక్షలు జరిపినట్టు- తెలుస్తోంది. 78 ఏళ్ల సోనియాగాంధీ చివరిసారిగా మే 27న దివంగత ప్రధాని జవహర్‌లా నెహ్రూ 61వ వర్ధంతి సందర్భంగా కనిపించారు.

## బెజవాడ పోయి బజ్జీలు తినొచ్చి..
## 'చంద్రబాబుతో రేవంత్ కుమ్మక్కు'

మొదటి పేజీ తరువాయి
కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణానికి ఆర్థికశాఖతో సమన్వయం చేసుకునే నిధులు తీసుకొచ్చాం. అర్థికశాఖకు సంబంధం లేదని ఈటల రాజేందర్ అనటం సరైంది కాదు ఆర్థికశాఖకు సంబంధం లేకుండా ఉండదు. ఈటల రాజేందర్ కు కొన్ని గుర్తు ఉండి ఉండకపోవచ్చు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కోసం నియమించిన సబ్ కమిటీలో నేను, ఈటల,తుమ్మల ఉన్నాం. సబ్ కమిటీ రిపోర్ట్‌పై నాతో పాటు ఈటల, తుమ్మల కూడా సంతకం చేశారు. తుమ్మల నాగేశ్వరరావును కూడా విచారణకు పిలవాలి కదా.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోన్న అప్పులపై కూడా త్వరలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాను.గోదావరి బనకచర్ల ప్రాజక్ట్ వలన తెలంగాణకు జరుగనున్న నష్టంపై కూడా ప్రజెంటేషన్ ఉంటుంది. బెజవాడ పోయి బజ్జీలు తినొచ్చి.. రేవంత్ రెడ్డి బనకచర్ల ప్రాజెక్ట్ పై ఏపీతో కుమక్కు అయ్యాడు. నా దగ్గర మరొక డాక్యుమెంట్ ఉంది. కమీషన్ దగ్గర అది బయట పెడతా. వాళ్ళు అడిగే అన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతూ రాత పూర్వకంగా ఇస్తాను' అని హరీష్ రావు చిట్ చాట్‌లో తెలిపారు.

## ఆటో డ్రైవర్లకు గుడ్ న్యూస్..
## హైదరాబాద్ లో కొత్త ఆటో రిక్షాలకు అనుమతి.. వీటికి మాత్రమే ఎంట్రీ

మొదటి పేజీ తరువాయి
ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ వాహనాలకు సంబంధించిన ఆటోలకు రేటిరోఫిట్మెంట్ చేసి వాటి ఇంజిన్‌ను ఎలక్ట్రిక్, సీఎన్‌జీ, ఎల్‌పీజీ లాగా మార్చుకోవడానికి 25 వేల వాహనాలకు అనుమతి ఇచ్చింది. అయితే ఇప్పటివరకు ఉన్న డీజిల్, పెట్రోల్ ఆటో రిక్షాల ట్రాన్స్‌ఫర్, డీజిల్, పెట్రోల్‌తో నడిచే కొత్త ఆటో రిక్షాలకు ఓఆర్‌ఆర్ పరిధిలో అనుమతించబడవు అని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. మరో వైపు ఓఆర్‌ఆర్ లోపల కొత్తగా 20 వేల ఎలక్ట్రిక్ ఆటో రిక్షాలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. 10 వేల కొత్త ఎల్పీజీ, 10 వేల కొత్త సీఎన్‌జీ ఆటో రిక్షాలకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో 65 వేల కుటుంబాలకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. అదే విధంగా డిమాండ్ కు తగ్గట్లుగా ప్రజారవాణాను మెరుగుపరుస్తూనే.. నగర కాలుష్యాన్ని తగ్గించవచ్చు. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## బనకచర్లపై కేంద్రం
## ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు

మొదటి పేజీ తరువాయి
కేంద్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు ఎలిజిబిలిటీ- వచ్చింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. త్వరలో అధ్యక్షుడి ఎన్నిక ఉంటుంది.. నేను మరోసారి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండను.. సేవ్ తెలంగాణ నినాదంతో బీజేపీ ముందుకు వెళ్తుంది.. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ముందుకెళ్తాం అన్నారు. బీజేపీ నేతగా ఈటల రాజేందర్ ను కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్లలేదు.. గత ఆర్థిక మంత్రిగా ఈటల విచారణకు వెళ్లారు.. బీజేపీ స్టాండ్ చెప్పాలని కమిషన్ అడగలేదు.. ఆర్థిక మంత్రిగా ఏం జరిగిందో ఈటల కమిషన్ ముందు వివరించారు.. ఇక, తుమ్మల నాగేశ్వర్ రావు ఆల్ పార్టీ మంత్రి.. బీఆర్ఎస్, టీడీపీ, కాంగ్రెస్ పార్టీలలో మంత్రిగా పని చేశారని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. దేశంలో గత 11 ఏళ్లుగా సుపరిపాలన సాగుతోందని, అందుకే యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోదీ చేపట్టిన కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా వివరించాలని, వ్యతిరేక ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని భాజపా శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణకు కేంద్రం అన్ని రంగాల్లో నిధులిచ్చిందని తెలిపారు. ఉగ్రవాదుల చేతుల్లో వందలమంది చనిపోతే గతంలో కాంగ్రెస్ స్పందించలేదు. ఉగ్రవాదులు పర్యాటకులను చంపితే 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాడులు చేశాం. తెలంగాణ రాష్ట్రాన్ని రక్షించే పార్టీ భాజపా. కాంగ్రెస్, భారాసలు ప్రజలకిచ్చిన హామీలను మరిచిపోయాయని కిషన్ రెడ్డి విమర్శించారు.

## తెలుగు రాష్ట్రాల్లో విషాద ఘటనలు

**- నదిలో గల్లంతయి ఏడుగురు యువకుల మృతి**
**- ఎపిలో ఒకరు, తెలంగాణలో ఆరుగురు మృత్యువాత**

తెలుగు రాష్ట్రాల్లో వేర్వేరు చోట్ల రెండు విషాదాలు చోటు చేసుకున్నాయి. నదిలో ఈతకు వెళ్లిన యవకులు గల్లంతు అయ్యారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని సీలేరు నదిలో సరదాగా నదీ స్నానానికి వెళ్లిన ఐదుగురు యువకులు ప్రవాహ వేగానికి కొట్టుకుపోయారు. అదే సమయంలో స్థానికులు గమనించి నదిలోకి యువకులను కాపాడేందుకు ప్రయత్నించారు. వీరిలో నలుగురు ఒడ్డుకు చేర్చగలిగారు కానీ, అభిలాష్ అనే యువకుడు మాత్రం గల్లంతయ్యాడు. చింతూరు మండలంలోని మోతుగూడెం సమీపంలో ఈ విషాదం సంభవించింది. నదిలో కొట్టుకుపోయిన యువకుడి ఆచూకీ కనిపెట్టేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఇకపోతే అలాగే తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోనూ ఆరుగురు నదీ స్నానానికి వెళ్లి గల్లంతయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజి ఎగువ ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. గోదావరిలో స్నానానికి వెళ్లిన ఏడుగురు యువకులు ప్రమాదవశాత్తూ ప్రవాహవేగానికి కొట్టుకుపోగా.. ఒకరు మాత్రమే సురక్షితంగా బయటపడిగలిగారు. గల్లంతైన వారిలో నలుగురు యువకులు అంబటిపల్లికి చెందినవారు కాగా మిగతా ఇద్దరు కొర్లకుంట గ్రామస్థులు. కాగా, అంబటిపల్లికి చెందిన నలుగురూ ఒకే కుటుంబానికి చెందినవారని సమాచారం. ప్రమాద ఘటన గురించి తెలిసి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. జాలర్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. మహదేవపూర్ మండలం అంబటిపల్లి దగ్గరలో గల మేడిగడ్డ బ్యారేజీ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. అయితే, గల్లంతైన వారిలో అంబటిపల్లి గ్రామానికి చెందిన నలుగు యువకులు పత్తి మధుసూదన్, పత్తి శివ మనోజ్, తొగరి రక్షిత్, కర్నాల సాగర్, ఉండగా.. కొర్లకుంట గ్రామానికి చెందిన ఇద్దరు యువకులైన పండు, రాహుల్ గోదావరిలో ఈరోజు సాయంత్రం స్నానానికి వెళ్లగా ప్రమాదవశాత్తు గోదావరి నదిలో పడి గల్లంతు అయ్యారు. కాగా, విషయం తెలుసుకున్న మహాదేవపూర్ ఎస్ఐ పవన్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్నారు. గల్లంతమైన యువకుల కొరకు గాలింపు చర్యలు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఇక, మేడిగడ్డ ఘటనపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అధికారులకు వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు.

## నేటినుంచి రెండ్రోజులు పాటు చేపమంది

**- నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏర్పాట్లు**

బత్తిన సోదరుల ఆధ్వర్యంలో నేటి నుంచి చేప మందును పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. మృగశిరకార్తె సందర్భంగా ఈ కర్యక్రమం ఏటా కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఆదివారం, సోమవారం రెండురోజుల పాటు ఈ మందును పంపిణీ చేసేందుకు భారీగా ఏర్పాట్లు- చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఉదయం తొమ్మిది గంటల నుంచి చేప ప్రసాదాన్ని పంపిణీ చేసేందుకు 32 కౌంటర్లను ఏర్పాటు చేశారు. మృగశిర కార్తె సందర్భంగా ఉబ్బసం వ్యాధిగ్రస్తుల కోసం ప్రతి యేటా బత్తిని కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహించే చేప మందు పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 8, 9 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించేందుకు జిహెచ్ఎంసి, మత్యశాఖ, ఆర్ అండ్ బి, వాటర్ వర్క్, విద్యుత్, పోలీస్, ట్రాఫిక్, రెవెన్యూ తదితర శాఖ ల అధికారులు సమన్వయంతో చేప మందు కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు- పూర్తిచేశారు. చేపమందు కోసం వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చే అస్తమా రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. చేప మందు కోసం లక్షలాది గా తరలివచ్చే అవకాశం ఉన్నందున లా అండ్ ఆర్డర్ పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. చేప మందు పంపిణీ కోసం లక్షన్నర చేప పిల్లలను అందుబాటులో ఉంచనున్నట్లు- మత్యశాఖ అధికారులు పేర్కొన్నారు.అయితే, ఐదు లక్షల మంది చేపమందు చేసుకునేందుకు రావచ్చని, ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లు- చేస్తున్నట్లు- బత్తిన సోదరులు,అధికారవర్గాలు పేర్కొంటున్నారు. వందలాది మంది ఉత్తర భారతీయులు చేప మందు కోసం 2 రోజుల ముందుగానే ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు చేరుకుని, చేపమందు కోసం ఏర్పాటు- చేసిన షెడ్లలో సేద తీరుతున్నారు. దీంతో వివిధ స్వచ్ఛంధ సంస్థలు ఇతర రాష్ట్రాల నుండి చేప మందు కోసం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు తరలివచ్చిన అస్తమా రోగులు, వారి సహాయకులకు భోజన సదుపాయం కల్పిస్తున్నాయి. మొత్తం 32 కౌంటర్ల ద్వారా చేపమందు పంపిణీకి సన్నాహాలు చేస్తుండగా, మహిళలు, పురుషులకు వేర్వేరుగా క్యూ లైన్‌లు ఏర్పాటు- చేసి, వృద్దులు, వికలాంగులు, చిన్నారులతో పాటు- విఐపిలకు ప్రత్యేక కౌంటర్ల ద్వారా చేపమందు పంపిణీకి ఏర్పాట్లు- చేస్తున్నారు. చేపమందు పంపిణీ సందర్భంగా ప్రజల సౌకర్యార్ధం మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు- చేయడంతో పాటు- పారిశుద్ధ నిర్వహణ కోసం 3 షిఫ్టుల్లో 300 మంది పారిశుద్ధ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి షిఫ్టుకు 100 మంది పారిశుద్ధ సిబ్బందితో నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించనుండగా, జలమండలి అ ధికారులు లక్షలాది మంచినీటి ప్యాకెట్ల పంపిణీ కోసం ఏర్పాట్లు- చేశారు. అన్ని ప్రధాన ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులను నడిపేందుకు ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టారు.

## రాజీవ్ స్వగృహ ప్లాట్ల వేలం

**- ఆదాయం కోసం సర్కార్ ఆమోదం**

రాష్ట్రంలో రాజీవ్ స్వగృహ హౌసింగ్ బోర్డు ఫ్లాట్లు-, స్థలాలు విక్రయంపై సర్కారు ప్రత్యేక దృష్టి సారించింది. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి అవసరమైన నిధుల సమీకరణలో భాగంగా పలు ప్రాంతాల్లో ఉన్న ఖాళీ స్థలాలు, ఫ్లాట్లు బహిరంగ వేలం వేయాలని హౌసింగ్ బోర్డు, రాజీవ్ స్వగృహ సంస్థలు నిర్ణయించాయి. ఇందుకు సంబంధించి గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్, హౌసింగ్ బోర్డు కమిషనర్ వీపీ గౌతం సిద్ధం చేసిన ప్రతిపాదనలకు వనరుల సమీకరణపై ఏర్పాటైన మంత్రి వర్గ ఉపసంఘం ఆమోదం తెలిపింది. ఈనెల 20వ తేదీ నాటికి ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేయాలని, అందుకు తగ్గ ఏర్పాట్లు- చేయాలని నిర్ణయం తీసుకున్నారు. రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పలు జిల్లాల్లోని 11 ప్రాంతాల్లో ఇప్పటికే పూర్తయి, పాక్షికంగా పూర్తయిన అపార్ట్ మెంట్ల ఫ్లాట్లతో పాటు, ఓపెన్ ప్లాట్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో నాలుగు ప్రాంతాల్లోని ఓపెన్ ప్లాట్లు-, ఖాళీ స్థలాలు బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నారు. ఎటువంటి వివాదాలు లేని భూములు, మంచి అందుబాటులో ఉండే సరసమైన ధరలతో నిర్మించిన అపార్ట్‌మెంట్లు-, ఫ్లాట్లు- కొనుగోలు చేసుకునేందుకు ఆసక్తి ఉన్నవారు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని గృహ నిర్మాణ సంస్థ కమిషనర్ గౌతం విజ్ఞప్తి చేశారు.

## మాకూ కేబినేట్‌లో చోటివ్వండి

**- సిఎంను కోరిన మాదిగ ఎమ్మెల్యేలు**

మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు అవకాశంకల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో పలువురు మాదిగ సామాజిక వర్గానికి ఎమ్మెల్యేలు కలిశారు. మంత్రివర్గంలో తమ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని కోరారు. వీరు ఇంతకు ముందే దిల్లీలో ఏఐసీసీ నేతలను కూడా కలిసి మంత్రివర్గంలో ఎస్సీ మాదిగ సామాజికవర్గం ఎమ్మెల్యేలకు అవకాశం కల్పించాలని విన్నవించారు. అనంతరం ఆ ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కు తిరిగివచ్చి సీఎం రేవంత్‌రెడ్డిని కూడా కలిసి ఇదే అంశంపై విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన వారిలో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఉన్నారు.

## మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్
### రాహుల్ ఆరోపణలపై ఇసి తీవ్ర స్పందన

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై ఎన్నికల కమిషన్ తీవ్రంగా స్పందించింది. రాహుల్ వాదనలు నిరాధారమని, చట్ట నియమాలకు అవమానమని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఎన్నికల కమిషన్ 2024 డిసెంబర్ 24న కాంగ్రెస్‌కు పంపిన సమాధానంలో ఈ వాస్తవాలన్నింటినీ ఎన్నికల కమిషన్ తన వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఇలాంటి అంశాలను మళ్లీ మళ్లీ లేవనెత్తడం ద్వారా ఈ వాస్తవాలన్నింటినీ పూర్తిగా విస్మరించినట్లు కనిపిస్తోంది. ఎవరైనా ఏదైనా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తే అది చట్టంపై అగౌరవానికి సంకేతం మాత్రమే కాకుండా, వారి సొంత రాజకీయ పార్టీ నియమించిన వేలాది మంది ప్రతినిధుల ప్రతిష్టను కూడా దెబ్బతీస్తుందని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఇది ఎన్నికల సమయంలో అవిశ్రాంతంగా, పారదర్శకంగా పనిచేసే లక్షలాది మంది ఎన్నికల సిబ్బందిని నిరాశ పరుస్తుంది. ఓటర్ల నుంచి ఏదైనా ప్రతికూల నిర్ణయం తర్వాత ఇలా చెప్పడం ద్వారా ఎన్నికల కమిషన్‌ను అపఖ్యాతి పాలు చేయడానికి ప్రయత్నించడం పూర్తిగా అసంబద్ధం అని పేర్కొంది. గత ఏడాది నవంబర్‌లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ ఆరోపించారు. ఇదే తరహాలో త్వరలో బిహార్‌లో జరుగనున్న ఎన్నికల్లోనూ రిగ్గింగ్ జరుగుతుందని ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల రిగ్గింగ్‌పై రాహుల్ రాసిన కథనాన్ని ఓ పత్రికలో పోస్టు చేశారు.

# టీయుసీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 07 :**
ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసీఐ) రాష్ట్ర ప్రథమ మహాసభల వాల్ పోస్టర్లను ఎన్.ఆర్ భవన్, కోటగల్లీలో ఆవిష్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా టీయుసీఐ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. అన్ని రకాల వస్తువుల ధరల పెరగడం, అందుకు అనుగుణంగా వేతనాలు పెరుగకపోవడంతో కార్మికుల జీవితాలు దుర్భరమవుతున్నాయన్నారు. అదే సమయంలో దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు, చట్టాలను రద్దుచేసే కుట్రలను కేంద్రప్రభుత్వం చేస్తున్నదన్నారు. అందులో భాగంగానే కార్మిక అనుకూల చట్టాలను కుదించి, 4 లేబర్ కోడ్ లను తీసుకొస్తున్నదన్నారు. మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తామన్నారు.



టీయూసీఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.నరేందర్, ఎం.సుధాకర్ లు మాట్లాడుతూ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసీఐ) తెలంగాణ రాష్ట్ర మహాసభలను నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జూన్ 21, 22 తేదీల్లో నిర్వహిస్తున్నామన్నారు. మొదటి రోజు ర్యాలీ బహిరంగ సభ 2వ రోజు ప్రతినిధుల సభ నిర్వహిస్తామన్నారు. ఈ మహాసభలకు టీయుసీఐ జాతీయ నాయకులు, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఈ మహాసభల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చిస్తామని, గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు పోరాటాల రూపకల్పన చేసుకుంటామన్నారు. జిల్లా కేంద్రంలో జరిగే ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టీయుసీఐ జిల్లా ఉపాధ్యక్షులు డి.రాజేశ్వర్ జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేష్ జిల్లా నాయకులు సాయన్న, కిరణ్ నాయకులు చరణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కర్మజీవి పుస్తకాన్ని ఆవిష్కరించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 07 :**
నిజామాబాద్ నగరానికి చెందిన కవి ఇప్పకాయల సుదర్శన్ రచించిన కర్మజీవి కవితా సంపుటిని శనివారం నిజామాబా ద్ నగరంలోని మార్కండేయ కల్యాణ మండపంలో నిజామ బాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రజలను చైతన్య వంతుల్ని చేసేలా కవులు కవిత్వం రాయాలని సూచించారు. కర్మ జీవి అనే కవితా సంకలనా న్ని తీసుకువచ్చి భారతీయ సాంస్కృతిక మూలాలను కవితా మయం చేసిన ఇప్పకాయల సుదర్శన్ అభినందనీ యులని ఆయన పేర్కొన్నారు. సమకాలీన అంశాలకు చిత్రిక పట్టేలా కవిత్వం రాసిన రచయిత సుదర్శన్ ను ఎమ్మెల్యే ఈ సందర్భంగా అభినందించారు. కర్మజీవి ద్వారా ఇప్పకాయల సుదర్శన్ జీవితంలోని జీవనసారాన్ని మొత్తం పుస్తకరూపంలో తీసుకువచ్చారని అన్నారు. ఈ సందర్భం గా ప్రముఖ గాయకులు సిర్ప లింగం ఆలపించిన సామాజిక గీతాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు గణపతి అశోక్ శర్మ, కాసర్ల నరేష్ రావు, వీపీ చందన్ రావ్,శ్రీమన్నారాయణ, నిజామాబాదు నగర పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యదర్శులు పెంట దత్తాద్రి, చౌటి భూమేశ్వర్, కోశాధికారి మోర సాయిలు, దత్తోపాసకులు ఇప్పకాయల హరిదాసు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి భావన ఆధ్యాత్మికతతో పాటు సేవా గుణాన్ని పెంపొందించుకోవాలి

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 07 :**
అవధూత దత్త పీఠాధిపతి, పరమ పూజ్య శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ 83వ జన్మదిన వేడుకల్ని నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని శ్రీ గురుదత్త ఆశ్రమం వ్యవస్థాపకులు నాగసాధు కైవల్య దత్తానందగిరి స్వామీజీ – శారదా మాతాజీ ఆధ్వర్యంలో శుక్రవారం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విశ్వకళ్యాణార్థమై గణపతి హోమాన్ని యాగ్నికుడిచే శాస్త్రోక్తంగా నిర్వహించారు. విశేషంగా నిర్వహించే స్వామీజీ వారి పాదుకాపూజను పాలతో అభిషేకించి సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. తదనంతరం మహాత్ములు భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజలు భక్తి భావనలను అలవరచుకుని ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సేవా తత్వాన్ని పెంపొందించుకొని సరైన గురువును ఎంచుకొని వారి మార్గదర్శనంలో నడవాలని హితవు పలికారు. తదనంతరం "దిగంబరా దిగంబరా శ్రీపాద వల్లభ దిగంబరా… అంటూ సామూహిక ఆధ్యాత్మిక భజనలు అందరినీ ఆకట్టుకున్నాయి. స్థానిక ఎడపల్లి మండల గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు, నిరుపేద మహిళలకు, ఆశ్రమంలో సేవలు అందిస్తున్న మహిళలకు 170 చీరలను పంపిణీ చేశారు. గురువులను ఘనంగా సన్మానించి గురు దక్షిణను కైవల్య దత్తానందగిరి స్వామీజీ అందజేశారు. ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన పేద విద్యార్థిని ఉప్పు వైష్ణవి పి. జి. చదువుకొరకై 5 వేల రూపాయలను శ్రీ గురుదత్త ఆశ్రమం ఎడపల్లి ట్రస్ట్ తరపున విరాళంగా అందజేశారు. దత్త బంధువులను, దత్త సేవకులను, దత్త కార్యకర్తలను కూడా సన్మానించారు. అన్న



పూజ చేసి అన్నదాన సత్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముంజెల రెడ్డి, నరేందర్ (ఏ.ఆర్.పి క్యాంప్), మస్కూరి గంగాధర్, జంగం గంగాధర్, కంకణాల రాజేశ్వర్, కోటగిరి బాల గంగాధర్, యోగేష్ తో పాటు ఎడపల్లి, బోధన్, నారాయన్ ఖేడ్, తదితర ప్రాంతాల నుండి పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 07 :**
నిజామాబాద్ జిల్లా కేంద్ర ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) సమావేశం పి.సుధాకర్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంను ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంటాక్ట్ విధానాన్ని తొలగించి కార్పొరేషన్ ఏర్పాటు చేసి కార్మికుల వేతనాలు పెంచుతానని హామీ



ఇవ్వడం జరిగిందని ప్రభుత్వ ఆసుపత్రులలో గత వేతనాల టెండర్ కాలపరిమితి ముగుస్తున్నందునంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి వేతనాలు,ఇతర సమస్యలు పరిష్కరించాలని, నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని 1000 పడకలకు పెంచి కార్మికుల సంఖ్యను పెంచాలని అన్నారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు భాగ్యలక్ష్మి, స్వరూప, భారతి, వెంకటేష్, రాధా కుమార్ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండగ



**- ఈద్గాలు, మసీదుల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ**


**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జూన్ 07 :**
జిల్లాలో ఈద్గాలు, మసీదుల వద్ద బక్రీద్ ప్రార్థనలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.జిల్లా కేంద్రంతో పాటు కోరుట్ల ,మెట్ పల్లిలో గల పలు ఈద్గా ల వద్ద జరుగుతున్న ప్రార్థనలు ఎస్పి గారు స్వయంగా



పరిశీలించారు. ఈద్గా, మసీదుల వద్ద ప్రార్థనలకు ఎలాంటి అంతరాయం లేకుండా ట్రాఫిక్ మరియు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముస్లింల త్యాగనిరతికి, ధర్మ నిబద్ధతకి ప్రతీక బక్రీద్ పండుగ అని అత్యంత భక్తిశ్రద్ధల తో బక్రీద్ పండగ జరుపుకుంటున్న ముస్లింల కు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్పీ వెంట డిఎస్పీలు రఘు చందర్, రాములు, సిఐ లు వేణుగోపాల్, సురేష్, అనిల్ కుమార్, మరియు ఎస్ఐలు ఉన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 07 :**
నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి జక్రాన్ పల్లి మండల కేంద్రంలో పలు కుటుంబాలను పరామర్శించారు. ఇటీవల అకాల మరణాలతో విషాదంలో మునిగిన కుటుంబాలకు ఎమ్మెల్యే భూపతి రెడ్డి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.జక్రాన్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైడి మల్లేష్ కుమారుడు గంగారెడ్డి అకాల మరణం చెందడంతో, వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. అదే విధంగా, సీనియర్ జర్నలిస్ట్ బుయ్య గంగాధర్ కుమార్తె వెన్నెల మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే, ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అలాగే జక్రాన్ పల్లి తాండాకు చెందిన బాదావత్ గమ్య కుమారుడు బాణావత్ శ్రీను, కేశ్ పల్లి తాండాకు చెందిన బాదావత్ భీమా కుమారుడు బాదావత్ నవీన్ రోడ్డు ప్రమాదాల్లో మరణించిన సందర్భంలో ఆయా కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించి, తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట పీసీసీ డెలికేట్



శేఖర్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, రూరల్ నియోజకవర్గ యువజన అధ్యక్షుడు ఉమ్మాజీ నరేష్, జక్రాన్ పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్నారెడ్డి, సోషల్ మీడియా కోర్డినేటర్ వినోద్, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# బోడుప్పల్ లో ఘనంగా బక్రీద్ వేడుకలు.

**హైదరాబాద్ సిటీ ఇంచార్జ్ (మన వెలుగు) జూన్ 07 :**



త్యాగానికి, విశ్వాసానికి, మానవతా విలువలకు, మత, సామాజిక ఐక్యతను పెంపొందించే బక్రీద్ పండుగను మేడ్చల్ మాల్కాజ్గిరి జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. నగరంలోని ప్రఖ్యాత కుతుబ్షాహీ అలంగీర్ మస్జీద్ నందు ముస్లింలు ప్రత్యేక ఈద్ అల్ అధా ప్రార్థనలు నిర్వహించారు.ఖుర్బానీ అంటే బలిదానం ఇవ్వడం, త్యాగం అనే అర్థాలున్నాయని ముస్లీం పెద్దలు అన్నారు. ఖుర్బానీ ఇవ్వడానికి హజరత్ ఇబ్రహీం అనే ప్రవక్త త్యాగమే కారణమని చెప్పారు. బక్రీద్ రోజున మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగం పేదలకు, రెండో భాగం బంధువులకు, మరో భాగం తన కుటుంబం కోసం వినియోగించడం ఆనవాయితీ అని ముస్లీం సోదరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ తాజుద్దీన్, మహబూబ్ అలీ, ఖాదర్, హమీద్,పాషా,షఫీ,ఉరూజ్, ఫిరోజ్,అబ్బాస్, నిజాం,జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి గుర్తు బక్రీద్ పండుగ

**- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు**


**మెట్ పల్లి (మన వెలుగు) జూన్ 07 :**



త్యాగానికి గుర్తు బక్రీద్ పండుగ అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వడి కృష్ణారావు అన్నారు బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం కోరుట్ల నియోజక వర్గము మెట్టుపల్లి పట్టణంలోని ఈద్గాలో మరో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ తో కలిసి ముస్లిం సోదరులు కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పట్టణంలోని పలువురు ముస్లిం ప్రముఖుల ఇళ్లలో వృద్ధులను ఇతరులను కలిసి కృష్ణారావు శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణానికి చెందిన ముస్లిం ప్రముఖులతో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, యామ రాజయ్య,పూదరి నర్సాగౌడ్, రాజేశ్వర్ గౌడ్,సంతోష్ రెడ్డి,వెంకట్ రెడ్డి,మహేందర్ తదితరులు ఉన్నారు.

# అంతర్ జిల్లా దొంగల ముఠాకు చెందిన ఇద్దరు అరెస్ట్


**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 07 :**
అంతర్ జిల్లా దొంగల ముఠాకు చెందిన ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. జిగిత్యాల జిల్లా చిలుకల వాడకు చెందిన షేక్ యామీన్, ఆదిలాబాద్ జిల్లా తాటిగూడ రైల్వే స్టేషన్ కు చెందిన సయ్యద్ ఫరూక్ గతంలో 20కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చారు. మహారాష్ట్రకు చెందిన సత్యతో కలిసి బాసరలో రూమ్ కిరాయికి తీసుకుని నిజామాబాద్ జిల్లాలో దొంగతనాలు చేసేవారు. ఇదే క్రమంలో నిజామాబాద్ రైల్వే స్టేషన్ దగ్గర పార్క్ చేసిన ఒక ద్విచక్ర వాహనాన్ని దొంగిలించారు. అదే బైక్ పై తాళం వేసిన ఏదైనా ఇంట్లో దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నారు.దొంగతనం చేసేందుకు తిరుగుతున్న క్రమంలో పోలీసులు పట్టుకుని విచారించగా నలుగురు ముఠాగా ఏర్పడి ఎడపల్లి పీఎస్ పరిధిలోని ఒక ఇంట్లో, ఒక షాప్ లో తాళాలు పగుల కొట్టి దొంగతనం చేశారు. అదేవి ధంగా నగరంలోని మూడో టౌన్ ఏరియాలో ఒక తాళం వేసి ఉన్న ఇంట్లో విలువైన వస్తువులు ఎత్తుకుని పోయారు. జక్రాన్ పల్లిలోని ఒక బెల్ట్ షాపులో కూడా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. అదేవిధంగా ట్రైన్ లలో తిరుగు తూ మొబైల్ ఫోన్లు దొంగతనాలు చేస్తున్న మేడ్చల్ జిల్లా దూపలల్లి, కోంపల్లికి చెందిన హన్మోహర్అరవింద్ తో కలిసి డబ్బులు పంచుకునేవారు. నిందితుల నుంచి రూ.5 వేల నగదు, 5సెల్ ఫోన్లు, ఒక టీవీ, రెండు ద్విచక్ర వాహ నాలు, దొంగతనం చేసేందుకు ఉపయోగించే పనిముట్లు స్వాధీనం చేసుకున్నారు. వీరిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.



# రేట్ల కోతతో సూచీలు రయ్.. రయ్..

రూ.3.63 లక్షల కోట్లు పెరిగిన మదుపర్ల సంపద
ఎఫ్ఐఐ కొనుగోళ్లు- రూ.1,009.71 కోట్లు
డీఐఐ కొనుగోళ్లు- రూ.9,342.48 కోట్లు

సమీక్ష




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కీలక రేట్లను 50 బేసిస్ పాయింట్ల మేర తగ్గించడం.. మన స్టాక్ మార్కెట్లో జోష్ నింపింది. నగదు నిల్వల నిష్పత్తిలో (సీఆర్ఆర్) 1% కోత విధించడం వల్ల డిసెంబరు కల్లా బ్యాంకింగ్ వ్యవస్థలోకి రూ.2.50 లక్షల కోట్ల అదనపు నిధులు వచ్చే వీలుండటంతో వడ్డీ రేట్ల ప్రభావిత రంగాల షేర్లు దూసుకెళ్లాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 747 పాయింట్ల మేర లాభపడగా.. ఎన్ఎస్ఈ నిఫ్టీ తిరిగి 25,000 పాయింట్ల ఎగువకు వెళ్లింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ 11 పైసలు పెరిగి 85.68 వద్ద ముగిసింది. బ్రెంట్ ముడి చమురు 1.62% పెరిగి 66.39 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లలో హాంకాంగ్, తైవాన్ మినహా మిగతా ప్రధాన దేశాల స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. ఐరోపా మార్కెట్లూ లాభాల్లోనే మొదలయ్యాయి. బీఎస్ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ శుక్రవారం రూ.3.63 లక్షల కోట్లు పెరిగి రూ.451.13 లక్షల కోట్ల (5.26 లక్షల కోట్ల డాలర్ల)కు చేరింది.



### స్వల్ప నష్టాల్లో మొదలైనా..

బీఎస్ఈ సెన్సెక్స్ క్రితం రోజు ముగింపు (81,442.04)తో పోలిస్తే స్వల్ప నష్టంతో 81,434.24 పాయింట్ల వద్ద ఆరంభమైంది. ఆ తర్వాత వెంటనే లాభాల్లోకి వచ్చి, చివరివరకు అదే ఒరవడిలో సాగింది. ఒక దశలో 82,299.89 పాయింట్ల వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని చేరినా, చివరకు 746.95 పాయింట్ల లాభంతో 82,188.99 పాయింట్ల వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 252.15 పాయింట్లు పెరిగి 25,003.05 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 24,671.45 పాయింట్ల వద్ద కనిష్ఠాన్నిబీ 25,029.50 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని నమోదు చేసింది.

### రెండు మినహా మిగతావి రాణింపు

సెన్సెక్స్ 30 షేర్లలో సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్ మినహా మిగతా 28 కంపెనీల షేర్లు లాభాల్లో ముగిశాయి. బజాజ్ ఫైనాన్స్ 4.93%, యాక్సిస్ బ్యాంక్ 3.15%, మారుతీ సుజుకీ 2.77%, ఇండస్ఇండ్ బ్యాంక్ 2.5%, ఎటెర్నల్ 2.10%, ఎంఅండ్ఎం 2.02%, టాటా స్టీల్ 2.01%, టైటన్ 1.64%, కోటక్ మహీంద్రా బ్యాంక్ 1.6% చొప్పున పెరిగాయి. బీఎస్ఈ రంగాల సూచీల్లో స్థిరాస్తి 4.74%, ఆర్థిక సేవలు 1.79%, లోహ 1.56%, వాహన 1.5%, కన్జ్యూమర్ డ్యూరబుల్స్ 1.3%, బ్యాంకెక్స్ 1.25% రాణించాయి. ఇండస్ట్రియల్స్, భారీ యంత్రపరికరాల సూచీలు డీలాపడ్డాయి.

### వడ్డీ రేట్ల ప్రభావిత షేర్లలో కొనుగోళ్లు...

ఆర్‌బీఐ నిర్ణయం వల్ల ఇళ్లు, వాహన అమ్మకాలు పెరుగుతాయనే అంచనాలు పెరిగాయి. ఫలితంగా స్థిరాస్తి రంగ సూచీ 5%, వాహన రంగ సూచీ 1.5%, బ్యాంకింగ్ సూచీ 1.25% రాణించాయి.

స్థిరాస్తి: గోద్రేజ్ ప్రోపర్టీస్ 6.75%, డీఎల్ఎఫ్ 6.16%, ఒబెరాయ్ రియాల్టీ 6.41%, ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ 5.03%, శోభా 4.72%, మాక్రోటెక్ డెవలపర్స్ 3.68%, సిగ్నేచర్ గ్లోబల్ 3.02%బీ ఫోనిక్స్ మిల్స్ 2.31%, అనంత్ రాజ్ 1.2%, బ్రిగేడ్ ఎంటర్‌ప్రైజెస్ 1.19% పెరిగాయి.

వాహన: అశోక్ లేలాండ్ 3.53%, మారుతీ 2.64%, హీరో మోటోకార్ప్ 2.17%, భారత్ ఫోర్జ్ 2.09%, మహీంద్రా అండ్ మహీంద్రా 2.02%, అపోలో టైర్స్ 1.84%, ఐషర్ మోటార్స్ 1.8%, టీవీఎస్ మోటార్ కంపెనీ 1.09%, బజాజ్ 0.92%, టాటా మోటార్స్ 0.24% చొప్పున లాభపడ్డాయి.

బ్యాంకింగ్: యాక్సిస్ బ్యాంక్ 3.15%, ఇండస్ఇండ్ బ్యాంక్ 2.5%, బ్యాంక్ ఆఫ్ బరోడా 1.65%, కోటక్ మహీంద్రా బ్యాంక్ 1.61%, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 1.42%, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 0.84%, ఫెడరల్ బ్యాంక్ 0.39%, ఐసీఐసీఐ బ్యాంక్ 0.16% చొప్పున రాణించాయి.

### జీవనకాల గరిష్ఠానికి బ్యాంక్ నిఫ్టీ

నగదు నిల్వల నిష్పత్తిని (సీఆర్ఆర్) 1% తగ్గించాలని ఆర్‌బీఐ నిర్ణయించడంతో నిఫ్టీ బ్యాంక్ సూచీ కొత్త శిఖరాలను చేరింది. ఈ నిర్ణయం వల్ల మరింగా రుణాలిచ్చేందుకు అనువుగా, డిసెంబరు కల్లా రూ.2.5 లక్షల కోట్లు బ్యాంకింగ్ వ్యవస్థలోకి రానుండటమే ఇందుకు నేపథ్యం. శుక్రవారం ఎన్ఎస్ఈ నిఫ్టీ బ్యాంక్ సూచీ 817.55 పాయింట్లు పెరిగి 56,578.40 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 934.15 పాయింట్ల లాభంతో 56,995 పాయింట్ల వద్ద జీవనకాల గరిష్ఠాన్ని నమోదు చేసింది.

# ఆర్‌బీఐ ఊరట..

## హోమ్‌లోన్ EMI భారం తగ్గనుంది ఇలా..!



నెలవారీ చెల్లింపుల వాయిదా భారం మోస్తున్న గృహ వినియోగదారులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి శుభవార్త చెప్పింది. కీలక వడ్డీరేట్లను ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించి మరింత ఊరట కల్పించింది. ఆర్‌బీఐ ఇలా రెపోరేటును సవరించడం ఈ ఏడాదిలో ఇది మూడోసారి. మొత్తంగా ఇప్పటివరకు ఒక శాతం వరకు వడ్డీరేటును తగ్గించింది. తాజా నిర్ణయంతో గృహ రుణగ్రహీతలపై ఈఎంఐ భారం మరింత తగ్గనుంది.

ఫ్లోటింగ్ రేట్‌పై గృహ రుణాన్ని తీసుకున్న వారికి సవరించిన వడ్డీరేటు ఆధారంగా ఊరట లభించనుంది. 2019 అక్టోబర్ 1 తర్వాత జారీ చేసిన గృహ రుణాలన్నీ ఫ్లోటింగ్ రేటుతో జారీ అయినవే. కాబట్టి వారికి బ్యాంకులు ఆ మేరకు వడ్డీ రేట్లను సవరిస్తాయి. పాత వినియోగదారులకే కాదు.. కొత్తగా రుణాలు తీసుకునేవారు తక్కువ వడ్డీకే రుణాలు పొందొచ్చు. పైగా ఎక్కువ మొత్తం రుణం పొందేందుకు అవకాశం ఉంటుందని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు.

ఆర్‌బీఐ రెపో రేటు తగ్గించిన నేపథ్యంలో రుణగ్రహీతల ముందు ఇప్పుడు రెండు ఆప్షన్లు ఉండబోతున్నాయి. ఒకటి ఈఎంఐ తగ్గించుకోవడం. రెండోది కాలవ్యవధి తగ్గించుకోవడం. దీంట్లో రెండో ఆప్షన్ ఎంచుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల దీర్ఘకాలంలో ఎక్కువ మొత్తంలో వడ్డీని ఆదా చేసుకోవచ్చని పేర్కొంటున్నారు.

### ఈఎంఐ ఎంత తగ్గనుందంటే..?

ఉదాహరణకు ఈ ఏడాది జనవరిలో 20 ఏళ్ల కాలవ్యవధికి రూ.50 లక్షల రుణం తీసుకున్నారనుకుందాం. అప్పట్లో బ్యాంకు వడ్డీ రేటు 8.50శాతం ఉంటే.. నెలకు రూ.43,391 చెల్లించాల్సి వచ్చేది. ఇప్పుడు ఆర్‌బీఐ మూడు దఫాల్లో వడ్డీ రేట్లను సవరించడంతో ఈఎంఐ మొత్తం రూ. 40,280కి తగ్గనుంది. అంటే నెలకు దాదాపు రూ.3వేల పైనే ఆదా అవుతుంది. దీర్ఘకాలంలో మొత్తంగా దాదాపు రూ.7.12లక్షల మేర వడ్డీ భారం తగ్గుతుంది.

### కాలవ్యవధి మార్చుకుంటే..

ఒకవేళ ఈఎంఐని స్థిరంగా ఉంచుకొని కాలవ్యవధిని మార్చుకుంటే గనుక.. రుణ చెల్లింపు గడువు దాదాపు మూడు సంవత్సరాల వరకు తగ్గుతుంది. ఈ ఏడాది జనవరిలో 240 నెలల కాల వ్యవధికి రూ.50 లక్షల రుణం తీసుకున్నారనుకుంటే.. ఆర్‌బీఐ ఊరటతో ఈ కాలవ్యవధి 206 నెలలకు తగ్గుతుంది. అంటే వడ్డీ భారం దాదాపు రూ.14.78 లక్షల మేర ఆదా అవుతుంది.

(గమనిక: గృహరుణం తీరడానికి ఉండే సమయం, తీసుకున్న రుణం మొత్తం ఆధారంగా ఈ మిగులు ఆధారపడి ఉంటుంది)

ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయంతో బ్యాంకులు ఎంత వేగంగా వినియోగదారులకు ఆ ప్రయోజనాన్ని బదిలీ చేస్తారనే దానిపై ఈ ఊరట ఆధారపడి ఉంటుంది. ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్ లెండింగ్ రేటుపై తీసుకున్న రుణాలను బ్యాంకులు వెంటనే సవరించాల్సి ఉంటుంది. మూడు నెలలకోసారి సమీక్షించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని ఆర్‌బీఐ నిబంధనలు చెబుతున్నాయి.

# హక్కుల రక్షణతో వివక్షకు స్వస్తి!

**అనాదిగా పితృస్వామిక సమాజంగా కొనసాగుతున్న భారతదేశంలో మహిళలు ఇంటా బయటా వివిధ రూపాల్లో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు.**

### సామాజిక నిర్మితి, సామాజిక సమస్యలు, మినహాయింపు



అనాదిగా పితృస్వామిక సమాజంగా కొనసాగుతున్న భారతదేశంలో మహిళలు ఇంటా బయటా వివిధ రూపాల్లో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. గృహహింస, లైంగిక వేధింపులు, పని ప్రదేశంలో వివక్ష, అసంఘటిత రంగంలో తక్కువ వేతనాలు, ప్రకటనల్లో అసభ్యత, సమాన అవకాశాలు లేకపోవడం మొదలైనవి ఎన్నో సామాజిక సమస్యలుగా పేరుకుపోయాయి. అందుకే రాజ్యాంగం లింగ వివక్షను నిషేధించింది. మహిళల కోసం ప్రత్యేక చర్యలు చేపట్టే అధికారాన్ని ప్రభుత్వానికి ఇచ్చింది. దేశంలో నెలకొన్న ఈ పరిస్థితిపై పోటీ పరీక్షార్థులకు వాస్తవ అవగాహన ఉండాలి. మహిళల రక్షణతో పాటు ఆర్థికంగా, సామాజికంగా సాధికారత కల్పించేందుకు చేసిన ముఖ్య చట్టాలు, తెచ్చిన పథకాలు, శ్రామికశక్తిలో స్త్రీల భాగస్వామ్యం వివరాలతో పాటు ప్రభుత్వం, పౌర సమాజం మహిళా వికాసానికి ఇంకా ఎలాంటి చర్యలు చేపట్టాలో తెలుసుకోవాలి.

### మహిళలు - సామాజిక సమస్యలు

భారతదేశంలోని 'ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ రిసెర్చ్ ఆన్ ఉమెన్' ప్రకారం 85% పురుషులు గత ఏడాది కాలంలో తమ భార్యలపై హింసాత్మకంగా ప్రవర్తించినట్లు అంగీకరించారు. ఈ సంస్థ 'బోల్' పేరుతో టెలివిజన్ కార్యక్రమాన్ని నిర్వహించి మహిళలకు చట్టాలపై అవగాహన కల్పిస్తోంది.

ఐక్యరాజ్యసమితి (యూఎన్ఓ) చార్టర్‌లోని ఆర్టికల్స్ 55, 56 సమానత్వం, మానవ హక్కుల పట్ల గౌరవాన్ని ప్రోత్సహిస్తాయి. 1975లో మెక్సికోలో, 1980లో కోపెన్‌హాగన్‌లో యూఎన్ఓ నిర్వహించిన సదస్సుల్లో మహిళల పట్ల లింగ సమానత్వం, అవకాశాలను ప్రోత్సహించే వ్యూహాలు, అభివృద్ధి, శాంతి అనే కోణాల్లో పలు లక్ష్యాలను నిర్దేశించారు.

'కన్వెన్షన్ ఆన్ ది ఎలిమినేషన్ ఆఫ్ ఆల్ ఫార్మ్స్ ఆఫ్ డిస్క్రిమినేషన్ అగైనెస్ట్ ఉమెన్' (సీఈడీఏడబ్ల్యూ) సదస్సు 1981లో జరిగింది. మహిళా హక్కుల అంతర్జాతీయ బిల్లుగా ఈ ఒప్పందం గుర్తింపు పొందింది. ఇందులో 166 దేశాలు చేరాయి.

న్యాయపరమైన రక్షణ: భారతదేశంలో ఐపీసీ సెక్షన్ 292 నుంచి 294 వరకు అశ్లీలత విషయంలో ఏవిధంగా వ్యవహరించాలో తెలియజేస్తాయి.

ఐపీసీ 292: అశ్లీల పుస్తకాలు, వస్తువుల విక్రయాలకు సంబంధించింది. దీన్ని 1969లో సవరించారు. కండోమ్‌ల ప్రకటనలు, శాస్త్రీయ అంశాలు, కళలు, మతపరమైన వ్యక్తుల విషయంలో కొన్ని మినహాయింపులు ఇచ్చారు.

సెక్షన్ 294: చలనచిత్ర పోస్టర్లు, హోర్డింగులు, 20 సంవత్సరాల్లోపు వారికి అశ్లీల వస్తువుల విక్రయం, అశ్లీల పాటల నిషేధం గురించి వివరిస్తుంది.

భారతదేశంలో చట్టాలు: 1) కుటుంబ న్యాయస్థానాల చట్టం-1984. 2) గర్భస్రావం, శిశుమరణాలకు సంబంధించిన అంశాలు ఐపీసీ 312 నుంచి 316 వరకు సెక్షన్లలో పొందుపరిచారు. 3) గృహహింస చట్టం 2005: శారీరక, మౌఖిక, భావోద్వేగ, ఆర్థిక, లైంగిక హింసలను ఈ చట్టం ద్వారా అరికడుతూ మహిళలకు సాంత్వన కలిగిస్తున్నారు. 4) మహిళల అసభ్య చిత్రీకరణ నిషేధ చట్టం - 1986 5) సతీసహగమన నిషేధ చట్టం - 1987

మహిళల సంరక్షణ కోసం అవలంబించాల్సిన విధానాలు: 1) క్రానిక్ స్కిజోఫ్రెనియా/ మానసిక బాధల నుంచి రక్షించాలి. దీన్ని ఒక అనారోగ్య పరిస్థితిగా గుర్తించాలి. 2) ఆల్కహాల్ వినియోగంపై పరిమితి విధించాలి. 3) మీడియాపై నియంత్రణ, సామాజిక మాధ్యమాల్లో అశ్లీల వెబ్‌సైట్లను నిషేధించాలి. 4) అమ్మాయిల వివాహ వయసు 21 ఏళ్ల తర్వాత ఉండాలి. 5) బాధిత మహిళలకు మధ్యంతర ఉపశమనం కలిగించే విధంగా నేరస్థుడు చెల్లించే జరిమానాను పెద్ద మొత్తంలో ఆమెకు తక్షణమే అందించేలా, పునరావాసానికి వినియోగించేలా చూడాలి. చట్టాలు సాధారణంగా పాతుకుపోయిన సామాజిక సమస్యలను పరిష్కరించలేవు. అందుకే ఇతర మార్గాల ద్వారా పరిష్కరించాలి. స్త్రీ - పురుషుల మధ్య సానుకూల అవగాహన, సత్సంబంధాలు పెంచేలా విద్య ఉండాలి.

భారతదేశంలో వైవాహిక అత్యాచారం ఒక నేరం: జాతీయ కుటుంబ, ఆరోగ్య సర్వే మూడో(2005-06), నాలుగో (2015-16) రౌండ్‌ల అంచనాల ప్రకారం వివిధ రాష్ట్రాల్లో మహిళలపై సన్నిహిత భాగస్వామి, సమీప బంధువుల హింస ప్రాబల్యం 3% నుంచి 43% మధ్య ఉన్నట్లు వెల్లడైంది. నీ 2019-20లో జరిగిన అయిదో రౌండ్ సర్వే ప్రకారం 18-49 ఏళ్ల మధ్య ఉన్న ప్రతి ముగ్గురు మహిళల్లో ఒకరు గృహహింస అనుభవిస్తున్నారు. కనీసం 5- 6% మంది మహిళలు లైంగిక హింస అనుభవిస్తున్నట్లు తెలియజేశారు.నీ ఐపీసీలోని వైవాహిక అత్యాచారం గురించి సెక్షన్-375లో పొందుపరిచారు.

18 ఏళ్ల కంటే తక్కువ వయసున్న బాలికతో ఒకవేళ వివాహం అయినప్పటికీ ఆ వివాహితుడు ఆమెతో లైంగిక సంబంధం కలిగి ఉండకూడదు.

భారతదేశంలో వైవాహిక అత్యాచార బాధితులు తమ భర్తపై వైవాహిక అత్యాచారం విషయంలో కేసు వేసే అధికారం లేదు.

ఐపీసీ-1860 నిబంధనల ప్రకారం పదేళ్ల కంటే తక్కువ వయసు ఉన్న బాలికతో వివాహమైతే అది బాల్య వివాహం. ఆ బాలికతో లైంగిక సంబంధం కలిగి ఉండకూడదు.

1940లో చేసిన సవరణ 15 సంవత్సరాలకు పైగా ఉన్న మహిళలతో మాత్రమే లైంగిక సంబంధం ఉండాలని సూచించింది. 2017, అక్టోబరులో సుప్రీంకోర్టు తీర్పు ఇస్తూ..18 ఏళ్లలోపు వివాహితతో పురుషుడు లైంగిక సంబంధం కలిగి ఉండకూడదని చెప్పింది.

జేఎస్ వర్మ కమిటీ సిఫార్సు: 2013లో దిల్లీలో నిర్భయ సామూహిక అత్యాచారం తర్వాత ఏర్పడిన జేఎస్ వర్మ కమిటీ, వైవాహిక అత్యాచారాన్ని క్రిమినల్ నేరంగా పరిగణించాలని సిఫార్సు చేసింది.

ఇండిపెండెంట్ థాట్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (2017) కేసు: ఈ కేసులో సుప్రీంకోర్టు 15 నుంచి 18 ఏళ్ల మధ్య వయసు ఉన్న మైనర్ భార్యతో లైంగిక సంబంధాన్ని నేరంగా పరిగణించింది. కానీ సెక్షన్-375 కి మినహాయింపును పరిశీలిస్తున్నప్పుడు వయోజన మహిళలపై వైవాహిక అత్యాచారానికి సంబంధించిన ప్రశ్నను పరిశీలించడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది.

స్త్రీలను సాధికారత వైపు మళ్లించే మార్గాలు: 1) మహిళలకు భూ యాజమాన్య హక్కులు కల్పించాలి. 2) స్త్రీలకు అనువుగా సాంకేతిక పరికరాలు రూపొందించాలి. సులువుగా ఉపయోగించుకొనే విధంగా యంత్రాలు తయారుచేయాలి. 3) విధానాల రూపకల్పనలో స్త్రీలకు



# అక్కడ ట్యాటు తొలగించిన సమంత

స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం నిర్మాతగానూ సినిమాలు చేస్తుంది. హీరోయిన్ గా స్టార్ డమ్ అందుకుంది సామ్.. ఇప్పుడు నిర్మాతగా మారింది. ఇటీవలే శుభం అనే సినిమా చేసింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. తక్కువ సమయంలో స్టార్ హీరోయిన్‌గా మారిపోయిన సమంత.. టాలీవుడ్ లో దాదాపు అందరు స్టార్ హీరోలతో నటించారు. సమంత అందానికి, నటనకు ఫిదా కానీ కుర్రాడు ఉండడు. సమంత తెలుగుతో పాటు తమిళ్, హిందీలోనూ నటిస్తూ మెప్పిస్తుంది. సిటాడెల్ అనే సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సామ్ గతంలో ఫ్యామిలీ మ్యాన్ 2 వెబ్ సిరీస్ లో నటించి మెప్పించింది. ఈ సిరీస్ తో హిందీ ఆడియన్స్ కు దగ్గరయిన సామ్ ఇప్పుడు. సిటాడెల్ సిరీస్ తో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ సిరీస్ ఓటీటీలోఅదరగొడుతోంది. నెట్ ఫ్లిక్స్ లో ట్రెండింగ్‌లో ఉంది ఈ సిరీస్. త్వరలోనే సమంత హీరోయిన్ గా ను బిజీ కానుంది. ఇదిలా ఉంటే తాజాగా సమంతకు సంబందించిన ఓ వీడియో వైరల్ అవుతుంది. ఈ వీడియోలో సమంత మెడ పై టాటూ కనిపించకపోవడంతో నెటిజన్స్ షాక్ అవుతున్నారు. సమంత టాటూ కనిపించకపోవడంతో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. సమంత టాటూ తొలగించిందని కొంతమంది. లేదు మేకప్ తో కవర్ చేసిందని మరికొంతమంది అంటున్నారు. సమంత మెడపై వైఎమ్‌సి అనే టాటూ ఉంటుంది. తన మొదటి సినిమా ఏమాయ చేసావె గుర్తుగా ఆ టాటూ వేయించుకుంది సమంత. గౌతమ్ మీనన్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో నాగ చైతన్య హీరోగా నటించాడు. అయితే ఈ వైఎమ్‌సి టాటూ గురించి పలు ఇంటర్వ్యూల్లోనూ చెప్పింది సమంత. ఇప్పుడు టాటూ కనిపించక పోవడంతో నెటిజన్స్ రకరకాలుగా స్పందిస్తున్నారు. ఇక సామ్ సినిమాల విషయానికొస్తే.. బాలీవుడ్ లో రక్త్ బ్రహ్మాండ్ అనే సిరీస్ లో నటిస్తుంది. ఈ సిరీస్ కు రాజ్ డీకే దర్శకత్వం వహిస్తున్నారు. అలాగే మా ఇంటి బంగారం అనే సినిమాలోనూ నటిస్తున్నారు సామ్.

# మూవీ ఇండస్ట్రీలో 8 గంటలు పని.. ప్రాజెక్ట్‌ను బట్టి సమయాలు మారతాయి: రానా



ఇటీవల కాలంలో పని గంటలపై విపరీతంగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం అది చిత్ర పరిశ్రమకూ వ్యాపించింది. పని గంటల కారణంగానే 'స్పిరిట్' నుంచి దీపిక పదుకొణె వైదొలగారని సామాజిక మాధ్యమాల వేదికగా వార్తలు రావడంతో ఇది కాస్త హాట్ టాపిక్ అయింది. ఈ క్రమంలో నటుడు రానా దగ్గుబాటి ఆసక్తికర రీతిలో స్పందించారు. పని సంస్కృతి, ఆర్థిక పరిస్థితులపై చర్చలు అనవసరమని అభిప్రాయపడ్డారు. నిరంతర సాధన, ప్రయత్నమే పని జీవితానికి అసలైన విలువ అని అన్నారు. భారతదేశ అభివృద్ధి పరిస్థితి, నిర్దేశిత ప్రమాణాలను చేరుకోవాలంటే మరింత సామర్థ్యం, ఎక్కువ పనిగంటలు అవసరమమవుతాయన్నారు.ఇక చిత్ర పరిశ్రమలో పని గంటల విషయానికొస్తే, అవి ప్రాజెక్ట్‌ను బట్టి మారుతూ ఉంటాయన్నారు. "మనం అర్థం చేసుకోవాల్సిన విషయం ఏంటంటే, భారత్ అభివృద్ధి చెందుతున్న దేశం. మనది పూర్తిగా అభివృద్ధి చెందిన దేశం కాదు. వివిధ దేశాల తలసరి ఆదాయం తీసుకుంటే, మన ఆర్థిక వ్యవస్థ 186వ స్థానంలో ఉంది. మద్రాసు నుంచి హైదరాబాద్‌కు మారిన తెలుగు ఇండస్ట్రీ నుంచి నేను వచ్చాను. వందలమంది తమ కుటుంబాలతో తట్టాబుట్టా సర్దుకుని, ఒక నగరం నుంచి మరొక నగరానికి వచ్చారు. నా వరకూ అది పని కాదు, జీవనశైలి. ప్రతి రాష్ట్రానికి దానికంటూ ప్రత్యేక పాలన ఉన్నట్లే ఒక్కో ప్రాజెక్ట్‌కు దానికి పనిచేసే వ్యక్తులను బట్టి పని వేళలు ఉంటాయి" "మహారాష్ట్ర తీసుకుంటే, అక్కడ 12గంటల షిఫ్ట్ విధానం ఉంటుంది. తెలుగు ఇండస్ట్రీలో ఎక్కువగా 8గంటల షిఫ్ట్ విధానం ఉంది. కానీ, మహారాష్ట్రలో ఉదయం 9గంటలకు కానీ, షూటింగ్ మొదలు కాదు. అదే తెలుగులో 7 గంటలకే పని మొదలైపోతుంది. సిటీలో ఉండే లొకేషన్, సెట్, స్టూడియో ఇలా చాలా అంశాలు ఇందులోకి వచ్చి చేరతాయి. ఇలా సాధారణమైన విషయం కానే కాదు. షూటింగ్‌కు వెళ్లేముందు సెట్‌లో చాలా సన్నద్ధత అవసరమవుతుంది. స్టూడియోలో కాస్త సౌకర్యంగా ఉంటుంది. ఇలా ప్రాజెక్ట్‌ను బట్టి అన్నీ మారిపోతుంటాయి. ఇవన్నీ చెప్పటానికి సాధారణంగానే ఉన్నా, అంత సులభమైనవి కావు. అలాగే దేశంలో 70–80శాతం మంది రోజువారీ సంపాదన వంద రూపాయలే. ఏ విషయాన్నైనా మనం సూక్ష్మ దృష్టితో చూడాలి. ఇంకా సాధించాల్సింది చాలా ఉంది" అని రానా అన్నారు.నటులు సెట్‌లో బలవంతంగా ఎక్కువసేపు ఉండాల్సి వస్తోందంటున్నారు? దీనిపై మీ అభిప్రాయం ఏంటి? అని అడగ్గా, 'ఎవరూ ఎవరినీ బలవంతంగా ఉండమని చెప్పరు. ఇది కూడా ఒక వృత్తి మాత్రమే. ఎవరూ ఒత్తిడి చేయరు. మీరు ఇందులో చేయాలనుకుంటే చేయొచ్చు. అది మీ ఎంపిక. జీవితంలో ఏది ముఖ్యమైందో ప్రతి ఒక్కరికీ తెలుసు. కొంతమంది నటులు కేవలం 4గంటలు మాత్రమే పనిచేసే వాళ్లూ ఉన్నారు. అది వాళ్ల పనితీరు"అని రానా చెప్పుకొచ్చారు.

# త్వరలో ట్రైలర్... అందులోనే కొత్త విడుదల తేదీ



'హరి హర వీర మల్లు' విడుదలపై చిత్రబృందం అధికారికంగా స్పందించింది. ముందు అనుకున్నట్టుగా ఈ నెల 12న చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకు రాలేకపోతున్నామని స్పష్టం చేసింది. త్వరలో ట్రైలర్ వస్తుందని, దాంతోపాటే తదుపరి విడుదల తేదీని ప్రకటించనున్నట్టు పేర్కొంది. కష్టమైనా తప్పనిసరి పరిస్థితుల్లోనే సినిమాని వాయిదా వేయాలనే నిర్ణయం తీసుకోవల్సి వచ్చిందని, ప్రతిష్ఠాత్మకమైన ఈ చిత్రాన్ని మరింత గొప్పగా మలిచేందుకు సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారని తెలిపింది. పవన్‌కల్యాణ్ కథా నాయకుడిగా నటించిన చిత్రమిది. ఎం.ఎం.జ్యోతికృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్‌రావు నిర్మిస్తున్నారు. ఎ.ఎం.రత్నం సమర్పకులు. ఈ సినిమాని మరోసారి వాయిదా వేస్తున్నట్టుగా శుక్రవారం ఓ ప్రకటనని విడుదల చేసింది చిత్రబృందం. సినిమాపై వస్తున్న ఊహాగానాల్ని ఎవ్వరూ నమ్మవద్దని, త్వరలోనే కొత్త విడుదల తేదీపై స్పష్టత వస్తుందని అందులో నిర్మాణ వర్గాలు పేర్కొన్నాయి. ప్రేక్షకుల మనసుల్లో నిలిచిపోయేలా ఈ సినిమాని మలుస్తున్నామని తెలిపాయి.



# షైన్ టామ్ చాకోని పరామర్శించిన మంత్రి సురేశ్ గోపి

రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రముఖ మలయాళ నటుడు, 'దసరా' సినిమా విలన్ షైన్ టామ్ చాకోని కేంద్ర మంత్రి సురేశ్ గోపి పరామర్శించారు. త్రిస్సూర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లిన కేంద్ర మంత్రి.. అక్కడ టామ్ చాకోని కలిసి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అక్కడి వైద్యులతో కూడా మాట్లాడారు. ప్రస్తుతం నటుడు, అతని ఫ్యామిలీ సభ్యుల ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. కాగా, ప్రముఖ మలయాళ నటుడు షైన్ టామ్ చాకో కుటుంబం రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. గురువారం రాత్రి తన తండ్రి, తల్లి, సోదరుడితో కలిసి టామ్ చాకో కేరళ రాష్ట్రం తిరుచ్చూర్ నుంచి బెంగళూరుకు కారులో బయల్దేరారు. శుక్రవారం ఉదయం తమిళనాడులోని ధర్మపురి సమీపంలో హొసూర్ జాతీయ రహదారిపై వెళ్తుండగా వీరు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న లారీని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో షైన్ టామ్ చాకో తండ్రి సీపీ చాకో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. షైన్ టామ్ చాకో, ఆయన సోదరుడు, తల్లి గాయపడ్డారు. పాలక్కోడు పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని, క్షతగాత్రులను ధర్మపురి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. షైన్ టామ్ చాకో తెలుగులో నాని, కీర్తి సురేశ్ జంటగా నటించిన 'దసరా' సినిమాలో విలన్‌గా నటించి పేరు తెచ్చుకున్నారు.

# రవితేజతో ఆషిక!

'అమిగోస్' చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైన ఆషికా రంగనాథ్.. అగ్రతారల సరసన వరుస అవకాశాలు అందుకుంటూ జోరు చూపిస్తోంది. ఇప్పటికే నాగార్జునతో 'నా సామిరంగ'లో ఆడిపాడిన ఆమె.. ప్రస్తుతం చిరంజీవితో కలిసి 'విశ్వంభర'లో సందడి చేస్తున్న సంగతి తెలిసిందే. కాగా ఇప్పుడామె మరో సీనియర్ స్టార్‌తో కలిసి తెర పంచుకునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. రవితేజ కథానాయకుడిగా కిశోర్ తిరుమల దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతున్న సంగతి విధితమే. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. వినోదం నిండిన ఈ కుటుంబ కథా చిత్రంలో రవితేజ సరసన ఇద్దరు నాయికలకు అవకాశముంది. అందులో ఓ పాత్రకు కేతికా శర్మను ఎంపిక చేసినట్లు ఇటీవల వార్తలు రాగా.. ఇప్పుడు మరో పాత్ర కోసం ఆషికాను సంప్రదించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ విషయమై



ఆమెతో చర్చలు పూర్తయినట్లు తెలిసింది. ఈ నెల 16నుంచి రెగ్యులర్ చిత్రీకరణ మొదలు కానున్న నేపథ్యంలో.. త్వరలోనే కథానాయికల పేర్లను అధికారికంగా ప్రకటించే అవకాశముంది. ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక ఆషిక ప్రస్తుతం తమిళంలో కార్తితో 'సర్దార్ 2' చిత్రంలో నటిస్తోంది. కన్నడలో 'గతవైభవ' అనే సినిమాని పూర్తి చేసింది.



# సినిమాకు విచిత్రమైన టైటిల్

కొన్నాళ్లుగా ఫ్లాపులతో సతమతం అవుతున్న పూరీ జగన్నాథ్ ఇప్పుడు టాలెంటెడ్ హీరో విజయ్ సేతుపతితో కలిసి ఓ ప్రాజెక్ట్ చేసేందుకు సిద్ధమయ్యాడు. ఈ సినిమాను చాలా పకడ్బందీగా ఎలా అయినా హిట్టు కొట్టాలని గట్టిగానే ప్లాన్ చేసారు పూరీ జగన్నాథ్. కొద్ది రోజులుగా ఈ సినిమాకు సంబంధించి అనేక రకాల వార్తలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తూ ఉన్నాయి. ఈ సినిమాలో టబు, రాధిక ఆప్టే వంటి హీరోయిన్లు నటించబోతున్నారు అంటూ వార్తలు రాగా, ఆ తర్వాత రాధికా ఆప్టే స్థానంలో నటి నివేదా థామస్ నటించనున్నట్టు ప్రచారం జరిగింది. వీటిపై ఇంతవరకు ఎలాంటి క్లారిటీ లేదు. ఇక ఈ సినిమా షూటింగ్ కోసం హైదరాబాద్ , చెన్నైలలో లొకేషన్లను వెతుకుతున్నారట. ఈ సినిమా షూటింగ్ జూన్ చివరి వారంలో ప్రారంభమవుతుందని తెలుస్తుంది. విజయ్ సేతుపతి, దర్శకుడు పూరి జగన్నాథ్ కలిసి నటిస్తున్న మొదటి చిత్రం కాగా, ఈ మూవీ హిట్ కావడం పూరీ జగన్నాథ్‌కి చాలా అవసరం. ఈ సినిమాపైనే పూరీ భవితవ్యం ఆధారపడి ఉంటుంది. ఏమాత్రం తేడా కొట్టి బెడిసి కొట్టినా కూడా పూరి జగన్నాథ్ కెరీర్ అంధకారంలో పడడం ఖాయం. అందుకే ఈ మూవీని ఒళ్లు దగ్గర పెట్టుకొని చిత్రీకరించనున్నాడు. పూరి జగన్నాథ్ తనదైన శైలిలో, ఓ సరికొత్త కథాంశంతో ఈ చిత్రాన్ని పూర్తిస్థాయి మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తీర్చిదిద్దుతాడని తెలుస్తుంది. విజయ్ సేతుపతి ఇమేజ్‌కు తగ్గట్టుగా ఆయన పాత్రను పవర్‌ఫుల్‌గా డిజైన్ చేసినట్లు సమాచారం. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ ఈ చిత్రాన్ని నిర్మించనుండగా, ఇప్పటికే నటీనటులు, సాంకేతిక నిపుణుల ఎంపిక పూర్తయినట్టు తెలుస్తుంది. తొలి షెడ్యూల్‌లో విజయ్ సేతుపతితో పాటు ప్రధాన తారాగణం అంతా పాల్గొననున్నారు. ఈ సినిమాలో కన్నడ నటుడు దునియా కీలక పాత్ర పోషించనున్నట్లు తెలుస్తుంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ సినిమాను ఏకకాలంలో విడుదల చేయనున్నారు. అయితే ఈ మూవీకి 'బెగ్గర్' అనే టైటిల్ ముందుగా అనుకున్నారు..ఇప్పుడు 'భవతీ భిక్షాందేహి' అనే టైటిల్ పరిశీలిస్తున్నారని తెలుస్తుంది. మూవీ టైటిల్ చూస్తుంటే బిచ్చగాడు మూవీ తరహాలో ఈ మూవీ ఉంటుందా అని కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# రాజ్ థాక్రేతో అనుబంధం అంటూ వార్తలు.. సోనాలి బింద్రే అసహనం

మహారాష్ట్ర నవ్‌నిర్మాణ్ సేన అధినేత రాజ్ థాక్రే తో తనకు అనుబంధం ఉందంటూ జరిగిన ప్రచారంపై నటి సోనాలి బింద్రే స్పందించారు. ఈ కథనాలపై అసహనం వ్యక్తం చేశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమెను ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారిన ఈ కథనాల గురించి ప్రశ్నించగా బదులిచ్చారు. ఇలాంటి ప్రచారాలు జరిగినట్లు తనకు పెద్దగా తెలియదన్నారు."మా ఇద్దరి గురించి ఇలాంటి ప్రచారం జరిగినట్లు నా దృష్టికి రాలేదు. చాలామంది నెటిజన్లు ఈవిధంగా మాట్లాడుకుంటున్నారని ఇప్పుడే తెలిసింది. నిజంగా ఇది బాధాకరం. మా రెండు కుటుంబాల మధ్య ఎన్నో ఏళ్ల అనుబంధం ఉంది. రాజ్ సతీమణి షర్మిలా, ఆమె తల్లికి మా పిన్ని మంచి స్నేహితురాలు. ఆ విధంగా ఇరు కుటుంబాల మధ్య మా చిన్నతనం నుంచే మంచి స్నేహం ఏర్పడింది. ఇప్పటికీ ఆ సాన్నిహిత్యం అలాగే కొనసాగుతోంది" అని సోనాలి బింద్రే



చెప్పారు.ఇదే ఇంటర్వ్యూలో రాజకీయాలపై తన అభిప్రాయాన్ని ఆమె బయటపెట్టారు. రాజకీయాల్లోకి అడుగుపెట్టే అవకాశం ఉందా? అని ప్రశ్నించగా..

అలాంటిది ఏమీ లేదని బదులిచ్చారు. "పాలిటిక్స్‌లోకి అడుగుపెట్టాలని ఏమాత్రం అనుకోవడం లేదు. ఎందుకంటే, ఆ రంగంలో రాణించాలంటే ప్రశంసలు, విమర్శలు ఏది ఎదురైనా తీసుకోవడానికి మనం సిద్ధంగా ఉండాలి. అంత ధైర్యం నాకు లేదు. రాజకీయాలపై నాకు పెద్ద అవగాహన లేదు" అని ఆమె వెల్లడించారు.1996లో మైకేల్ జాక్సన్ ఇండియా వచ్చినప్పుడు ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లి ఆయన్ని ఆహ్వానించిన వారిలో రాజ్ థాక్రే,, సోనాలి బింద్రే ఉన్నారు. సుమారు 30 ఏళ్ల తర్వాత వీరిద్దరూ ఇటీవల ముంబయిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో కలిసి పాల్గొన్నారు. ఆ సమయంలో సోనాలి, రాజ్ నవ్వుతూ మాట్లాడుకున్నారు. దీనికి సంబంధించిన ఓ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. అది చూసిన పలువురు నెటిజన్లు.. వీరిద్దరి మధ్య అనుబంధం ఉందంటూ ప్రచారం చేశారు.